# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 21.01.2025 | 24 క్యారెట్లు 86,215.00 | కిలో వెండి 97,678.00 | 30°C | సంపుటి:3 | సంచిక:90

www.vishalabharati.com




# కాళేశ్వరంలో అక్రమాలు..!

## అంచనాలు అడ్డగోలుగా పెంపు

- భారీ అవకతవకలు గుర్తించిన పీసీ ఘోష్ కమిషన్
- నేటి నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్
- త్వరలో కేసీఆర్, హరీష్‌రావు, ఈటలపై విచారణ
- 204 పేజీలతో ప్రాథమిక నివేదిక సిద్ధం
- మార్చిలోపు తుది నివేదిక

**కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగినట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీల నిర్మాణంపై కమిషన్ విచారణ కొలిక్కి వచ్చింది. మార్చి నెలాఖరుకల్లా విచారణపై నివేదికను ప్రభుత్వానికి అందించే అవకాశాలున్నాయి. ఇప్పటి వరకు నిర్వహించిన సుదీర్ఘ విచారణలో అవకతవకతలు, అక్రమాలపై 204 పేజీలతో కమిషన్ ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. 12 అధ్యాయాలతో నివేదికను రూపొందించారు.**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టుతో ముడిపడిన ఫైళ్లను అధ్యయనం చేయడంతో పాటు పలువురు సాక్షులను ప్రశ్నించి సేకరించిన ఆధారాలతో ఈ నివేదికను కమిషన్ తయారు చేసింది. బ్యారేజీల నిర్మాణంతో పాటు ఇతర పనుల్లో భారీగా అవకతవకతలు జరిగినట్టు కమిషన్ నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. కాంట్రాక్టర్లకు అనుచిత లబ్ధి కలిగించడానికి బ్యారేజీల అంచనాలను ఏటేటా అడ్డగోలుగా పెంచడంతో పాటు జరగని పనులకూ రూ.కోట్లలో బిల్లులు జారీ చేసినట్టు కమిషన్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఒక బ్యారేజీకి సంబంధించి పనులు ప్రారంభించడానికి ముందే 25 శాతానికి పైగా నిధులు కాంట్రాక్టర్‌కు చెల్లించినట్లు కమిషన్ గుర్తించింది. భారీగానే అధికారులకు ముడుపులు అందాయని అంచనాకు వచ్చింది. బ్యారేజీలకిసంబంధించిన విధానపర నిర్ణయాలు, సాంకేతిక, ఆర్థికపర అంశాలపై విచారణ దాదాపుగా పూర్తి కావస్తోంది. ఈ నెలతో పాటు ఫిబ్రవరిలో రెండు పర్యాయాల్లో మరి కొందరు సాక్షులను ప్రశ్నిస్తే విచారణ పూర్తి కానుంది. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందే తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించే అవకాశముంది. బడ్జెట్ సమావేశాల్లో ఈ నివేదికపై చర్చించే అవకాశం ఉంది. కమిషన్ ఇప్పటివరకు 80 మందికి పైగా ఇంజనీర్లు, ఐఏఎస్, మాజీ ఐఏఎస్ అధికారులను ప్రశ్నించింది.

**నేటి నుంచి మళ్లీ విచారణ..**

మంగళవారం నుంచి మరో దఫా ప్రశ్నించే కార్యక్రమాన్ని చేపట్టనుంది. తొలిరోజు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును ప్రశ్నించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాల సమీకరణ కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్

..మిగతా 2 లో



## దావోస్‌లో చంద్రబాబు, రేవంత్ భేటీ

- ఎయిర్‌పోర్టులో కలిసిన ఇరువురు సీఎంలు
- పలు అంశాలపై చ ర్చలు
- ప్రారంభమైన ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సు
- తొలిరోజు ఘనంగా గ్రాండ్ ఇండియా పెవిలియన్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం జ్యూరిక్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడును కలుసుకున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు,

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## సర్కారు జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం!

- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న విద్యాశాఖ
- సీఎం రేవంత్ ఆదేశాల మేరకు ముందుకు
- ప్రభుత్వం ఆమోదిస్తే త్వరలోనే మొదలు

## బీఆర్ఎస్ రైతు మహాధర్నా రద్దు

- అనుమతి ఇవ్వని పోలీసులు
- హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- జోక్యం చేసుకోలేమని విచారణ వాయిదా



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రేపటి కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు అయింది. కాగా, కాంగ్రెస్ సర్కార్ రైతులకు

..మిగతా 2 లో



## రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ

- 9 మంది సీనియర్ నేతలతో ఏర్పాటు
- ప్రధాన ప్రతిపక్షంగా సర్కారుకు దిశానిర్దేశం చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2 లో

## రూ.1.63 లక్షల కోట్ల నిధులివ్వండి



- రాష్ట్రంలోని పది ప్రాజెక్టులకు సహకరించండి
- ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్ రోడ్లకు రూ.45 వేల కోట్లు
- హైదరాబాద్ మెట్రో రెండోదశకు రూ.24,269 కోట్లు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి వినతి

3 లో



## అమెరికాకు ఇక స్వర్ణయుగం

- అమెరికా ఫస్ట్ అన్నదే నా నినాదం
- ప్రపంచ దేశాల్లో అగ్రస్థానంలో నిలబెడతా
- యూఎస్47వ అధ్యక్షుడిగా ట్రంప్ తొలి ప్రసంగం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

అమెరికాలో ఇప్పుడిక స్వర్ణయుగం మొదలవుతుందని నూతనాధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్(78) ప్రకటించారు. అగ్రరాజ్యం

..మిగతా 3 లో



## నేటి నుంచి గ్రామసభలు

- 24వ తేదీ వరకూ నిర్వహణ
- 4 పథకాలకు లబ్ధిదారుల గుర్తింపు
- గ్రామసభల్లో అర్హుల జాబితా ప్రదర్శన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభల నిర్వహణకు వేళైంది. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు,

..మిగతా 2 లో

## మద్యం ధరలు 10–15 శాతం పెంపు..?



- టీజీబీసీఎల్‌కు నివేదికను సమర్పించిన త్రిసభ్య కమిటీ
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందజేత
- సీఎం రేవంత్ రాష్ట్రానికి వచ్చాక నిర్ణయం
- దిగొచ్చిన యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ
- కేఎఫ్ బీర్లు తిరిగి సరఫరా చేస్తామంటూ లేఖ
- నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందజేత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలకు చెల్లిస్తున్న ధరలను 10-15 శాతం వరకు పెంచాల్సిందిగా ఈ అంశంపై అధ్యయనం చేసిన త్రిసభ్య కమిటీ సూచించినట్లు తెలుస్తోంది. మద్యం కంపెనీలకు చెల్లించే ధరలను సమీక్షించేందుకు ప్రభుత్వం నియమించిన ఈ కమిటీ తన నివేదికను తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ (టీజీబీసీఎల్)కు ఇటీవలే సమర్పించింది. దీనిపై ఉన్నత స్థాయిలో అధికారుల చర్చలు ప్రారంభమయ్యాయి. టీజీబీసీఎల్ బోర్డు సోమవారం సమావేశమై కమిటీ నివేదికపై ప్రాథమికంగా చర్చించింది. విదేశీ పర్యటనలో ఉన్న

..మిగతా 3 లో




## నాలుగు రంగాల్లో గవర్నర్ ప్రతిభా పురస్కారాలు

- వ్యక్తులు, సంస్థల ఎంపిక
- 26న అవార్డుల ప్రదానం

3 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
21.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# కాళేశ్వరంలో అక్రమాలు..!

**మొదటిపేజీ తరువాయి:** కార్పొరేషన్‌కు అనుమతుల జారీలో ఆర్థిక శాఖ కీలక పాత్ర పోషించింది. కాళేశ్వరం కార్పొరేషన్‌కు లేని ఆదాయాన్ని కాగితాలపై చూపి రుణాలను సమీకరించినట్టు వచ్చిన ఆరోపణలపై ఆయన్ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది. బీఆర్ఎస్ నేత వి.ప్రకాష్‌తో పాటు బ్యారేజీల నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ ఒకటి రెండు రోజుల్లో ప్రశ్నించే అవకాశంఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆడిట్ నిర్వహించిన కాగ్ అధికారులను సైతం ప్రశ్నించనుంది. మాజీ ఈఎన్‌సీతో పాటు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేసిన మరో మాజీ ఐఏఎస్‌ను రెండోసారి ప్రశ్నించే అవకాశం ఉంది.

**ఫిబ్రవరిలో కేసీఆర్, హరీష్‌రావు, ఈటలకు పిలుపు..**

కాళేశ్వరంపైనిర్ణయాలు తీసుకున్న నాటి సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌ను ప్రశ్నించడానికి కమిషన్ ఫిబ్రవరిలో పిలవనుంది. వీరికి సమన్లు జారీ చేయడానికి ముందు వారికి వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాధారాలను కమిషన్ సిద్ధం చేసుకుంటోంది. కేసీఆర్‌ను ప్రశ్నించడంతో విచారణ ముగుస్తుంది. ఆ తర్వాత నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తారు.



## దావోస్‌లో చంద్రబాబు,
# రేవంత్ భేటీ

మొదటిపేజీ తరువాయి

ఉన్నతాధికారులతో కలిసి గత నాలుగు రోజులుగా సింగపూర్‌లో పర్యటించిన సీఎం రేవంత్.. అక్కడి నుంచి దావోస్ సమావేశాల కోసం బయలుదేరి సోమవారం జ్యూరిక్ విమానాశ్రయానికి చేరుకున్నారు. మరోవైపు ఇవే సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు కూడా అదే సమయంలో జ్యూరిక్ విమానాశ్రయానికి చేరుకోవడంతో.. ఇద్దరు సీఎంలు అక్కడే కొద్దిసేపు భేటీ అయ్యారు. వీరితోపాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై ఇరువురు సీఎంల మధ్య చర్చ జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం సోమవారం రాత్రి 'ఎక్స్'లో పేర్కొంది.

**దావోస్‌లో ఘనంగా గ్రాండ్ ఇండియా పెవిలియన్**

దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర మంత్రులు జయంత్ చౌధరి, చిరాగ్ పాస్వాన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే పక్కా ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే అక్కడ 21, 22, 23 తేదీల్లో జరిగే సదస్సులో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. భారీ పెట్టుబడుల లక్ష్యంగా దాదాపు 15 ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

# సాంప్రదాయ కళల్లో అద్భుత కళారూపం యక్షగానం

- ఈ కళ నైతిక విలువలను ప్రతిబింబిస్తుంది
- సాంప్రదాయ కళను ఇప్పటికీ కొనసాగించడం ప్రశంసనీయం
- జానపదా కళారూపాలకు ప్రభుత్వ ప్రోత్సాహం కల్పిస్తాం
- కళాకారులను అభినందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ఘనంగా శ్రీ సోమేశ్వర చందు యక్షగాన రెండవ వార్షికోత్సవాలు

విశాలభారతి, పాలకుర్తి:



దేవురుప్పల మండలం చిన్నమడూరు గ్రామంలో శ్రీ సోమేశ్వర చందు యక్షగాన రెండవ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విరి రెడ్డి హాజరయ్యారు. యక్షగాన కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యక్షగానం భారతీయ సాంప్రదాయ కళలలో ఒక అద్భుతమైన కళ అని తెలిపారు. ఈ కళ జానపద జీవన శైలిని, దేవతారాధనను, నైతిక విలువలను ప్రతిబింబిస్తుందన్నారు. యక్షగానం ద్వారా భక్తి, వినోదం, విద్యా ప్రసారం జరుగుతుందని పేర్కొన్నారు. యక్షగాన కళాకారులు తమ ప్రతిభతో సాంప్రదాయ కళను కొనసాగించడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కళాకారులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఈ కళను అందించగలమన్నారు. ప్రభుత్వం ఈ విధమైన సాంస్కృతిక కార్యక్రమాలకు, కళారూపాలకు మద్దతు ఇవ్వడానికి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. యక్షగానం వంటి కళల ప్రదర్శనలకు తగిన ఆర్థిక సహాయం, వేదికల్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. శ్రీ సోమేశ్వర చందు యక్షగాన సమాజం చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఈ సమాజం యక్షగాన కళను గ్రామస్థాయిలో విస్తరించి, ప్రజల హృదయాలకు చేరువ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రెండవ వార్షికోత్సవంగా జరపడం ఒక గొప్ప ఘనత అని పేర్కొన్నారు. యువతను సాంప్రదాయ కళల పట్ల ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని, వారు ఈ కళలతో అనుబంధం కలిగి ఉంటే అది సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కళలను ప్రోత్సహించడం సమాజ వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ప్రసంగం ముగించడానికి ముందు, యక్షగాన కళాకారులకు, నిర్వాహకులకు తన అభినందనలు తెలియజేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. కళాకారులు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్‌లో ఇలాంటి మరెన్నో వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. యక్షగానం రూపంలో సాంప్రదాయాన్ని సజీవంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, ప్రముఖులు, మండల నాయకులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం!

- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న విద్యాశాఖ
- సీఎం రేవంత్ ఆదేశాల మేరకు ముందుకు
- ప్రభుత్వం ఆమోదిస్తే త్వరలోనే మొదలు

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని సర్కారు భావిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటర్ విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ ఆమోదం లభిస్తే వచ్చే విద్యా సంవత్సరం (202526) నుంచి అమలు చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 425 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా... సుమారు 1.70 లక్షల మంది చదువుతున్నారు. కళాశాలలన్నీ నియోజకవర్గ, మండల కేంద్రాల్లోనే ఉండటంతో పలువురు విద్యార్థులు రోజూ దూరప్రాంతాల నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. పొద్దున్నే భోజనం తెచ్చుకునే వీల్లేనివారు మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఈ పరిస్థితి వల్ల డ్రాపౌట్లు పెరిగిపోతున్నాయి. హాజరు కూడా 50 శాతానికి మించడం లేదు. ఈ సమస్యల నివారణకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్ లో ఈ పథకానికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయి. అందుకనుగుణంగానే వారం రోజుల్లో ఇంటర్ విద్యాశాఖ ప్రతిపాదనలు సమర్పించనుంది. ఒక్కో విద్యార్థిపై పూటకు రూ.20 నుంచి రూ.25 వరకు ఖర్చవుతుందని..ఏటా రూ.100 120కోట్లు అవసరమవుతాయని ప్రాథమిక అంచనా.

# కొండాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

- యూత్ అధ్యక్షులు కన్నబోయిన రాజు
- ఉపాధ్యక్షుడు కోల రాకేష్ జనరల్ సెక్రెటరీ పాకమహేందర్
- ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పనిచేస్తాం
- యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ

రాయపర్తి, విశాలభారతి:







రాయపర్తి మండలం,కొండాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నబోయిన రాజు,ఉపాధ్యక్షుడు కోల రాకేష్ ,జనరల్ సెక్రెటరీ పాక మహేందర్ లను ఏకగ్రీవంగా గ్రామ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ సభ్యులు ఎన్నుకొన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నబోయిన రాజు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి ఆదేశానుసారం ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పనిచేస్తూ,గ్రామ అభివృద్ధికి పాటు పడుతూ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. బీఆరెస్ పదేండ్ల పాలనలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వలేదని,దాంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే నూతన రేషన్ కార్డులను గ్రామసభల ద్వారా అందిస్తూ, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనున్న ధరణి ,ఇందిరమ్మ ఇండ్లులాంటి సమస్యలకు పరిష్కారమార్గం చూపుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెరా కళ్యాణ్ గౌడ్, గ్రామపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి దాదారపు రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్, ముఖ్య నాయకులు నాయకులు మాదారపు అశోక్ , రాసమాల సుధాకర్, కనుకుంట్ల అశోక్, నూనె సుమన్ ,పెదగొని సంతోష్ ,తరాల రాజు అనబత్తుల ముఖేష్ అనబత్తుల నరేష్ కనుకుంట్ల,మదగాని రంజిత్, సతీష్ చంద్ర కనుకుట్ల శ్రావణ్ చంద్ర కనుకుట్ల మధుకర్ కొండ సంతోష్ బొమ్మగాని రవి,రెడ్డబోయిన రాజు, ఆవిరేండ్ల లింగన్న,అశోక్ తేరాల రాజు,కన్నబోయిన రవి, కోల వెంకటేష్ కోల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత కుమారుడి మృతదేహానికి
# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నివాళి

- కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే
- కరెంట్ షాక్‌తో మృతిచెందిన ధారావత్ గోపి

విశాలభారతి, పాలకుర్తి:

రాయపర్తి మండలం ఏకే తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారావత్ గోపి, దారావత్ హమ్య హమ్మిల చిన్నకుమారుడు దారావత్ గోపి ఆదివారం నాడు వ్యవసాయ బావి దగ్గర ప్రమాదవశాత్తూ విద్యుత్తు షాక్ తగిలి మరణించారు. సోమవారం నాడు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అతని పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మందాటి శుదర్శన్ రెడ్డి, కూల్లూరి దామెందర్ రెడ్డి, రవి నాయక్, మండల నాయకుడు చెరుకూరి నాగేశ్వర్ రావు, గ్రామ పార్టీ నాయకుడు బాధ్రు నాయక్, మాజీ సర్పంచ్ సోము నాయక్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామసభలు

తరువాయి భాగం

గతంలో మీసేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధంచేయనున్నారు. దిలాఉండగా.. సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు.

# బీఆర్ఎస్ రైతు మహాధర్నా రద్దు

తరువాయి భాగం

ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. పోలీసుల అనుమతి విషయంలో ఇప్పుడే జోక్యం చేసుకోలేమని హైకోర్టు తెలిపింది. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల నేపథ్యంలో బందోబస్తు ఇవ్వలేమని.. 26 తర్వాత రద్దీ ప్రాంతంలో కాకుండా అనువైన ప్రాంతంలో సభ నిర్వహించుకునేందుకు అభ్యంతరం లేదనే వాదనలు విన్న హైకోర్టు బీఆర్ఎస్ నేతల లంచ్ మోషన్ పిటీషన్‌ను 27కు వాయిదా వేసింది.

# రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభపరిస్థితులపై అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో 9 మందితో ఏర్పాటుచేసిన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నట్లు తెలిపారు. ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తిస్తుందని చెప్పారు. ఏడాదిలో వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేస్తుందని వివరించారు. క్షేత్రస్థాయి దుర్భర పరిస్థితులను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయశాఖ మంత్రికి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నివేదికను అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని



ఇప్పటికే 400 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళనకరమన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న సదుద్దేశంతోనే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
21.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

# షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందేలా చూడాలి

- బాల్కొండ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

బాల్కొండ, విశాల భారతి



రాష్ట్ర ప్రభుత్వం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను రిలీజ్ చేసిన వెంటనే లబ్ధిదారులకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ బాల్కొండ తహశీల్దార్ సంతోష్‌కు బాల్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలోని పలు మండలాల్లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలల క్రితమే రిలీజ్ చేయడం జరిగిందని,కానీ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆ చెక్కుల పంపిణీ ప్రక్రియ జరగకుండా చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఇవ్వాల్సిన చెక్కులను ఇవ్వక పోగా, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తరుణంలో బాల్కొండ నియోజకవర్గ గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యేను మీరు ఎందుకు ఇలా సంక్షేమ పథకాలు అందించలేదని ప్రశ్నించడంతో ప్రజలల్లో తిరగలేక చెక్కుల పంపిణీ బహిష్కరిస్తున్నట్లు తనకు తానే చెప్పుకుంటున్నరని అన్నారు. ప్రజలపై రాజకీయాలు ఆపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమంలో భాగస్వామ్యం కావాలి కానీ, పేద మధ్యతరగతి ప్రజలపై రాజకీయాలు మంచిది కాదని విజ్ఞప్తి చేస్తూ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.



# ఆకునూరులో పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

సైదాపూర్, విశాల భారతి :-

మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పాఠశాల సమయం తర్వాత సోమవారం ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు గూడూరి రవీందర్ రెడ్డి బైరి సుధాకర్ హన్మండ్ల భాస్కర్ లు ఆకునూరు వెంకటేశ్వర పల్లి లోని 10వ తరగతి విద్యార్థుల ఇంటింటా తిరిగారు. విద్యార్థులు ఇంటి వద్ద ఎలా చదువుతున్నారని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. టీవీలకు సెల్ ఫోన్లకు విద్యార్థులను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ డిసెంబర్ మాసం నుండి ప్రతిరోజు ఉదయం వేకప్ కాల్స్ చేస్తున్నామని అన్నారు. జనవరి 4న 10వ తరగతి విద్యార్థుల ఇంటింట తిరిగామని విద్యార్థుల ఇంటి వద్ద తిరగడం ఇది రెండవసారి అని అన్నారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు ఆదేశాలతో జనవరి 20 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేకత తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరుకావాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు.

# 'నేటి నుంచే వార్డు సభలు'

తుర్కయంజాల్, విశాలభారతి:



తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన కోసం మంగళవారం నుంచి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. అర్హుల నుంచి దరఖాస్తుల పరిశీలన కోసం, వార్డుల వారీగా వార్డు సభలను నిర్వహిస్తున్నామని అన్నారు. మంగళవారం రోజున రాగన్నగూడ, మునగనూరు, కోహెడ, తొర్రూరు, బ్రాహ్మణపల్లి పరిధిలోని సభలు నిర్వహిస్తామన్నారు. బుధవారం రోజున తుర్కయంజాల్, కమ్మగూడ, ఇంజాపూర్, ఉమర్‌ఖాన్‌గూడలో వార్డు సభలు నిర్వహిస్తామని అమరేందర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఎవరైనా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఆధార్ కార్డు, కులం సహా పూర్తి చిరునామాతో వార్డు సభల్లో సంప్రదించాలని సూచించారు.

# నాలుగు రంగాల్లో గవర్నర్ ప్రతిభా పురస్కారాలు

వ్యక్తులు, సంస్థల ఎంపిక
26న అవార్డుల ప్రదానం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:




పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సంస్కృతి అనే నాలుగు రంగాల్లో వ్యక్తులు, సంస్థలు చేస్తున్న సేవలకు గవర్నర్ ప్రతిభా పురస్కారాలు2024 (గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్సీ) అందజేయనున్నట్లు గవర్నర్ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తెలిపారు. అవార్డుల కోసం నామినేషన్లు ఆహ్వానించగా 594 దరఖాస్తులు అందాయని.. జీహెచ్‌ఎంసీ, ఇతర పట్టణాల నుంచి 331, గ్రామీణ ప్రాంతాల నుంచి 263 ఎంట్రీలు వచ్చినట్లు వెల్లడించారు. నామినేషన్ల వడపోత అనంతరం జ్యూరీ కమిటీ 9 ఎంట్రీలను ఎంపిక చేసిందని.. ఆయా వ్యక్తులు, సంస్థలకు ఈ నెల 26న రాజ్‌భవన్‌లో జరిగే 'ఎట్ హోమ్' కార్యక్రమంలో అతిథుల సమక్షంలో గవర్నర్ అవార్డులు అందజేస్తారని తెలిపారు. ఈ అవార్డు కింద రూ.2 లక్షల నగదు, ప్రశంసాపత్రం అందజేస్తారన్నారు. ఎంపికైన వారి వివరాలను జ్యూరీ ఛైర్మన్, పద్మభూషణ్ పురస్కార గ్రహీత కె.పద్మనాభయ్య ప్రకటించారు. కార్యక్రమంలో జ్యూరీ సభ్యుడు, పర్యావరణవేత్త అనిల్‌కుమార్, పద్మశ్రీ పురస్కార గ్రహీతలు డా.పద్మజారెడ్డి, డా.పి.హనుమంతరావు, గవర్నర్ సంయుక్త కార్యదర్శి భవానీ శంకర్ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలన

పెద్ద అంబర్ పేట్ విశాలభారతి:



పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ ఐదవ వార్డులోని కోహెడ రోడ్డుకు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుంచి నాలా వరకు జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ఐదో వార్డ్ కౌన్సిలర్ బోర్ర అనురాధ సురేష్ పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నటువంటి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరువతో వార్డుల అభివృద్ధి ధ్యేయంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.

# కవితకు పసుపు రైతుల మీద శ్రద్ధ లేదు

ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడడం హాస్యాస్పదం
బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి

బాల్కొండ, విశాల భారతి



ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ మీద ఉన్న ఇంట్రెస్ట్ పసుపు రైతుల మీద లేదని నిజామాబాద్ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పసుపు రైతుల కోసం అలుపెరుగని పోరాటం చేశానన్న కవిత మాట్లాడిన మాటలు వింటుంటే ప్రజలు, పాత్రికేయలే కాకుండా బీఆర్‌ఎస్ నాయకుల సైతం నవ్వుకుంటున్నారన్నారు. ఆమె తీహార్ జైలుకు సైతం పసుపు బోర్డు సాధన కొరకే వెళ్లినట్టు చెప్పుకుందన్నారు. కవిత త్రిముఖ వ్యూహం గురించి మాట్లాడుతుందని, వాళ్ల కుటుంబ త్రిముఖ వ్యూహం ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఆస్తులు కూడబెట్టడం, ప్రజలను హింసించడం, ప్రతిపక్షాలని బెదిరించడం, ఇవే వారి అసలు త్రిముఖ వ్యూహాలన్నారు. ప్రతీ మూడేళ్లకోసారి పసుపు ధర పెరుగుతుందని, అందులో ఎంపీ అర్వింద్ గొప్పతనం ఏమీ లేదని కవిత అన్నారని, మరి కవిత ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు పసుపు ధర ఎందుకు పెరగలేదన్నారు. కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే,అప్పటి టీఆర్‌ఎస్ ప్రభుత్వం పసుపు రైతుల కొరకు వేల్పూర్ లో స్పైసెస్ పార్క్ కొరకు 42 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినపుడు,కనీసం ఒక వ్యవసాయాధార పరిశ్రమని కూడా ఎందుకు తేలేకపోయారనని ప్రశ్నించారు. కేవలం మీ కమీషన్లకు భయబడే పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. ప్రపంచానికి యోగా నేర్పిన రాందేవ్ బాబాని కూడా భయపెట్టిన చరిత్ర కవితదన్నారు. పసుపు శుద్ధి కర్మాగారాలు పెట్టాలంటే, అక్కడున్న అప్పటి ఎంపీ కవితకి ఆత్మశుద్ధి కావాలని రాందేవ్ బాబా తన శిష్యులతో అన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పసుపు రైతుల గురించి పలువురిని కలిశానని కవిత గొప్పలు చెప్పుకుంటున్నారని,కానీ పసుపు బోర్డుని సాధించిన తమ నాయకుడు ఏనాడు కూడా తన గొప్పదని పేర్కొనలేదని అన్నారు. పసుపు రైతుల కొరకు కవిత కనీసం సుతిలి, దబ్బనం కూడా ఇవ్వలేదని, కానీ తమ నాయకుడు మాత్రం వందల సంఖ్యలో బాయిలర్లు, పాలిషర్లు, వేల సంఖ్యలో టార్పాలిన్ షీట్లు అందించారన్నారు. తాను పోరాటం చేస్తున్నప్పుడు అరవింద్ కు రాజకీయాలు కూడా తెలియవని కవిత అంటున్నారని, ఆమె తండ్రి కేసీఆర్ కి రాజకీయ జీవితం ఇచ్చిన డి.శ్రీనివాస్ కుమారుడైన అరవింద్ కు రాజకీయాలు తెలియవా అని ప్రశ్నించారు. ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని,10 సంవత్సరాల మీ నాయకులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా? అని అంటూనే,ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా మీ తండ్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ప్రవళిక, మెట్టు విజయ్,సుక్క మధు,సుధీర్, ఇందిరా,వనిత,బైకాన్ సుధా,సుమిత్ర, ఆకుల హేమలత,సాయివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం ధరలు 10–15 శాతం పెంపు..?

తరువాయి భాగం

సీఎం రేవంత్‌రెడ్డి తిరిగి వచ్చేలోపు ఈ నివేదికను టీజీబీసీఎల్ ప్రభుత్వానికి అందించనుంది. ముఖ్యమంత్రి వచ్చాక ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. వాస్తవానికి మద్యం తయారీదారులకు ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను ఎక్సైజ్ చట్టం ప్రకారం ప్రతి రెండేళ్లకోసారి సమీక్షించాల్సి ఉంటుంది. దీనికోసం టీజీబీసీఎల్ గతంలోనే త్రిసభ్య కమిటీని నియమించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారితో పాటు సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ సభ్యులుగా ఉన్నారు. మద్యం తయారీదారులకు చెల్లించాల్సిన ధరల పెంపుపై ఈ కమిటీ గత ఆరు నెలలుగా అధ్యయనం చేస్తోంది. రాష్ట్రంలో మొత్తం 51 మద్యం తయారీ కంపెనీలు ఉండగా.. త్రిసభ్య కమిటీ పలు మార్లు మద్యం తయారీదారులతో సమావేశమైంది. మద్యం ధరలపై వారి సూచనలు స్వీకరించింది. యూబీ నిర్ణయం తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్సైజ్ శాఖపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి.. పక్క రాష్ట్రాల మద్యం ధరలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా అధ్యయనం చేసిన త్రిసభ్య కమిటీ ఆ నివేదికను టీజీబీసీఎల్‌కు సమర్పించింది.

**మళ్లీ వస్తున్న కింగ్‌ఫిషర్ బీర్లు..**

పెండింగ్ బిల్లులు చెల్లించకపోవటం.. గత కొన్నేళ్లుగా బీర్ల ధరలు పెంచకపోవటంతో.. యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ ఇకపై తెలంగాణకు బీర్ల సరఫరా నిలిపేస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో.. మందుబాబులకు వచ్చే ఇబ్బందులను గుర్తించిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించింది. యునైటెడ్ బ్రూవరీస్ సంస్థతో కీలక చర్చలు జరిపింది. ఆ చర్చలు సఫలం కావటంతో.. రాష్ట్రాన్ని కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాను మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించినట్టు యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం (జనవరి 20న) రోజున యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వంతో కీలక చర్చల తర్వాత కేఎఫ్ బీర్ల సరఫరాను మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపింది యునైటెడ్ బ్రూవరీస్. అయితే.. ప్రస్తుతం ఉన్న ధరలకే సరఫరా చేస్తారా లేక ధరలు పెంచుతారా అన్నది మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. ధరల విషయంపై త్వరలోనే సమాచారం ఇస్తామని సంస్థ తెలిపింది. ఈ సరఫరా చేసే నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం రోజు స్టాక్ ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో యునైటెడ్ బ్రేవరీస్ సంస్థ వెల్లడించింది. తెలంగాణకు మళ్లీ కింగ్ ఫిషర్ బీర్లు వస్తున్నాయన్న వార్తతో మద్యం ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై తమ ఫేవరెట్ బ్రాండ్ బీర్ అందుబాటులో ఉంటుందని పండగ చేసుకుంటున్నారు.

# రూ.1.63 లక్షల కోట్ల నిధులివ్వండి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1.63 లక్షల కోట్ల మేర నిధులను మంజూరు చేయించడంలో సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఓడిశాలోని కోణార్క్‌లో జరుగుతున్న 'రాష్ట్రాల గనులు, ఖనిజాల శాఖల మంత్రుల' మూడో జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన డిప్యూటీ సీఎం.. అక్కడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వివిధ ప్రాజెక్టుల అంచనా వ్యయాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. హైదరాబాద్ చుట్టూ చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ప్రాజెక్టుకు 2016లో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని కిషన్‌రెడ్డికి గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లని.. దీని భూసేకరణ కోసం 50 శాతం మేర ఖర్చును భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్‌ఆర్) నుంచి ప్రతిపాదిత రీజినల్ రింగు రోడ్డు వరకూ అభివృద్ధి చేయాలనుకుంటున్న 10 గ్రీన్ ఫీల్డ్ (కొత్త) రేడియల్ రోడ్లకు రూ.45,000 కోట్లు అవసరమని, వీటిని మంజూరు చేయించాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ కింద 76.4 కిలోమీటర్ల మేర కొత్త కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని, ఇందుకుగాను రూ.24,269 కోట్లు కావాలని విజ్ఞప్తి చేశారు. మూసీ నది తీరాభివృద్ధి ప్రాజెక్టు కింద.. మూసీ నది పునరుజ్జీవ చర్యలు, బాపుఘాట్ వద్ద గాంధీ సరోవర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఈ ప్రాజెక్టుకు రూ.14,100 కోట్లు అవసరమని తెలిపారు. గోదావరి నుంచి 5 టీఎంసీల నీటిని మళ్లించి మూసీ నదిని శుద్ధి చేయాలని నిర్ణయించామని, దీనికి రూ.7,440 కోట్లు కావాలని వివరించారు. హైదరాబాద్ మహా నగరంలో 7,444 కిలోమీటర్ల పొడవునా సీవరేజ్ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించామని, ఈ ప్రాజెక్టు వ్యయం రూ.17,212.69 కోట్లు అని తెలిపారు. వరంగల్ నగరంలో భూగర్భ మురికినీటి వ్యవస్థను అభివృద్ధి చేయడానికి రూ.4,170 కోట్లతో ప్రణాళికను రూపొందించామన్నారు. బందరు పోర్ట్ నుంచి హైదరాబాద్ డ్రై పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని ప్రతిపాదించామని.. దానికి అవసరమైన రూ.17,000 కోట్లను ఇప్పించాలని కోరారు. రాష్ట్రంలోని గోదావరి లోయ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించాలన్నారు.

# అమెరికాకు ఇక స్వర్ణయుగం

తరువాయి భాగం పేరుప్రఖ్యాతులను నిలబెట్టేందుకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అక్రమ వలసలను అరికడతామని, దేశ దక్షిణ సరిహద్దులో ఎమర్జెన్సీ విధిస్తామని ప్రకటించారు. ట్రంప్ సోమవారం మధ్యాహ్నం అమెరికా 47వ అధ్యక్షునిగా ప్రమాణం చేశారు. ఈ బాధ్యతల్ని ఆయన స్వీకరించడం ఇది రెండోసారి. వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్ భవనంలో అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ఆయనతో ప్రమాణం చేయించారు. తమ కుటుంబ బైబిల్‌ను, 1861లో అమెరికా అధ్యక్షుడిగా అబ్రహాం లింకన్ ప్రమాణం చేసినప్పటి బైబిల్‌ను చేతపట్టుకుని ఆయన దీనిని పూర్తిచేశారు. అనంతరం ప్రసంగించారు. ఇకపై అమెరికా అన్నిరంగాల్లో వర్ధిల్లుతుందని, ప్రపంచవ్యాప్తంగా మళ్లీ గౌరవం పొందుతుందని చెప్పారు. ఎవరూ తమను అలుసుగా తీసుకోలేరని, అందరికీ అసూయ కలిగించేలా ప్రస్థానం సాగిస్తామని తెలిపారు. 'అమెరికా ఫస్ట్' (అమెరికాయే ముందు) అనేది నినాదంగా దేశాన్ని అగ్రస్థానాన నిలబెడతానని ప్రతినబూనారు.

ఇకపై జనవరి 20ని విమోచన దినంగా జరుపుతామని ఆయన ప్రకటించారు. గత ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందనీ, ఈసారి బాగా జరిగాయంటూ.. జో బిడెన్‌ని మళ్లీ టార్గెట్ చేశారు. అంతేకాదు.. ఇదివరకటిలాగానే.. అమెరికా దక్షిణ సరిహద్దుల్లో ఎమర్జెన్సీ విధిస్తానన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
21.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## 22న పివైఎల్ ల ఐక్యత సభను జయప్రదం చేయండి

- పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి

సూర్యాపేట, విశాల భారతి

2013లో పివైఎల్ సంఘం నుండి చీలిపోయినటువంటి కొంత మంది తిరిగి ఈనెల 22 న ఆలేరులో ఐక్యత కానున్నట్లు, ఈ సందర్భంగా విలీన సభను నిర్వహిస్తున్నామని యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పివైఎల్ సూర్యపేట జిల్లా కోశాధికారి బండి రవి పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు పి వై ఎల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం చెందయాని, దీనితో యువకులలో అసంతృప్తి వ్యక్తం అవుతుందని తెలిపారు. విచ్చలవిడిగా మత్తు పదార్థాలు, బెల్ట్ షాపులు, మాదకద్రవ్యాలు,గంజాయి లభ్యం కావడంతో యువత నేడు వాటికి బానిసవుతున్నారని, దీనిని పాలకులు అరికట్టడం లేదని విమర్శించారు. బలమైన యువజన ఉద్యమాన్ని నిర్మాణం చేయడానికి రెండు పి వై ఎల్ సంఘాల ఐక్యత ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఐక్యత సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు విరబోయిన లింగయ్య, పెద్దింటి అశోక్ రెడ్డి, దండి ప్రవీణ్, రాజేష్, మునిష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు ప్రభాకర్ కు ఘన నివాళులు

విశాల భారతి, భీమదేవరపల్లి :



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు, ధర్మారం గ్రామానికి చెందిన చెప్యాల ప్రభాకర్ జనవరి 14న పరమపదించిన విషయం తెలుసుకొని రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ వారి స్వగృహంలో ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రత్నం, కత్తెరమల్ల సదానందం, మోరే మధు, పల్లె సమ్మన్న, మిడిదొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కె జి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

సూర్యాపేట, విశాల భారతి



కల్లు గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కెజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కల్లు గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కల్లుగీత కార్మికులు ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్లు గీత వృత్తి పై సుమారు 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని, వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బ్రతుకుతెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల కంటే కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తదేమో అని గంపెడు ఆశతో గీత కార్మికులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 2024 అక్టోబర్ 18న రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులో జరిపి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 22 డిమాండ్స్ ను రూపొందించి ప్రభుత్వానికి అందజేశామని, ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని ఆవేదన వెలిబుచ్చారు. వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును ప్రభుత్వం ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, కానీ ఇవి చాలా పరిమితంగా ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రాష్ట్రంలో 2 లక్షల 50 వేల మంది ఉంటే 10 వేల మందికి మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. కొన్ని గ్రామాల వారికి ఇంకా రాలేదని, వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారని, మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారని చె ప్పారు. ఏడాది కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 7 కోట్ల 95 లక్షల రూపాయలు ఇప్పటివరకు బాధితులకు అందలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో నెల రోజుల లోపు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని, 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామన్నారని, అన్న మాట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలో వృత్తి చేస్తున్న గీత కార్మిక సొసైటీల పునరుద్ధరణ గురించి కూడా చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవింద్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రెండు వేల పెన్షన్ ను చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించారని, ఇంకా ఇది ఆచరణ రూపం దాల్చలేదని తెలిపారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహన సంస్కారాల కొరకు 25,000లు, దెబ్బలు తగిలిన వారికి 15,000 బడ్జెట్ లేదనే పేరుతో నిలిపివేశారని, దీనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అందరికీ ఇస్తుందని చెప్పారని, హామీలు ఏవి కూడా అమలు కాలేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు. కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు మాట్లాడుతూ సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, ప్రమాద బాధితులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరారు.

బెల్ట్ షాపులను నిరోధించాలని, చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని, పర్యాటక కేంద్రమైన సద్దలచెరువు కట్టపై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. భర్త చనిపోయిన వెంటనే భార్యకు వింతంతువు పింఛన్ ఇవ్వాలని, గీత కార్మికుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికులు చెపట్టిన ధర్నాకు జర్నలిస్ట్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఐతగాని రాంబాబు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం, గునగంటి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు జెరిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, బట్టిపల్లి నాగ మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, మండవ సైదులు, బెల్లంకొండ ఇస్తారి, సోమగాని మల్లయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, బోడ సైదులు, బోడ పరుశరాములు, గుండగాని శ్రీనివాస్, డొనేట్ పిచ్చయ్య, అనంతుల చంద్రయ్య, బత్తిని నరేష్, పుట్ట చంద్రయ్య, సిగ యాదయ్య, గడ్డం ఎల్లమ్మ, బూర సైదమ్మ, యర్రగాని అనసూర్య, పసునూరి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నేత్రదానం చేయడానికి ముందుకు రావాలి

ఆమనగల్లు, విశాల భారతి :

నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి మరోమారు జీవించాలని నేత్రదానం మహాదానమని నేత్రదానం చేసి మరో ఇద్దరికి దృష్టి భాగ్యం కల్పించిన వారు అవుతారని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిభిరంలో కంటి వైద్యులు ఏం చంద్రశేఖర్ 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందిని ఐ ఒ ఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రికి తరలించినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి ఎంగలి బాలకృష్ణ, క్లబ్ సభ్యులు కొర్వి వెంకటయ్య, హెల్త్ సూపర్వైజర్ తిరుపతిరెడ్డి, డిఇఓ విష్ణు, ఆస్పత్రి సిబ్బంది తదితరు పాల్గొన్నారు.



## జీవిత బీమా ప్రతి కుటుంబానికి అండ

ఆమనగల్లు, విశాల భారతి :

జీవిత బీమా ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. సోమవారం తలకొండపల్లి మండలం కర్కాస్ తండాకు చెందిన వ్యక్తి పోస్టల్ శాఖలో 10 లక్షల బీమా చేసి మృతి చెందాడు. మృతుడికి మంజూరైన బీమా చెక్కును సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, నాయకులు బాలాజీ సింగ్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

## మహా కుంభమేళాలో ఎంపీ అరవింద్ చిత్రపటానికి జలాభిషేకం

బాల్కొండ, విశాల భారతి

మహా కుంభమేళాలో బీజేపీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ,ఎంపీ అర్వింద్,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి చిత్రపటానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సెల్ కన్వీనర్ మంగ్లరపు నవీన్ మాట్లాడుతూ ఎంపీ అర్వింద్ జిల్లాకు పసుపు బోర్డును తీసుకొచ్చి పసుపు పండించే రైతన్నల కుటుంబాల్లో వెలుగును తీసుకొచ్చారన్నారు. కొన్ని దశాబ్దాల రైతన్నల కళ నెరవేరిందని అన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు జలాభిషేకం చేశామన్నారు.




ఈ కార్యక్రమంలో ప్రశాంత్, క్రాంతి, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

బాల్కొండ,విశాలభారతి

పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భీమ్‌గల్ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా భీమ్‌గల్ మాదిగ జేఏసీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి ఎస్సీ వర్గీకరణ కోరుకుంటున్నా మాదిగలందర్నీ ఈ దేశం నుంచి బహిష్కరించాలని అన్నారు.భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేసి మా మాదిగలందరు దైవంగా పోల్చే మందకృష్ణ మాదిగని కొట్టి చంపుతామని, వర్గీకరణకు అనుకూలంగా ఉన్న వారందరినీ బహిష్కరించాలని ఆయన అన్నారు.ఇలా బహిరంగ ప్రకటన చేసి రెచ్చగొట్టి కార్యక్రమాలు చేస్తున్న పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భీమ్‌గల్ పోలిసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గడల ప్రసాద్,రతన్ రాజ్,యోనా,రాజేందర్,శ్రీను,కృష్ణ, గంగాధర్,సాయిబాబా,ముత్తెన్నా,కృష్ణ,నరేష్ అన్ని గ్రామాల పెద్దమనుషులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరించిన ఎమ్మెల్యే వేముల

బాల్కొండ, విశాల భారతి



కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చనందుకు నీరసనగా ఈ దఫా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్టు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ కు లేఖ రాసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంపై రోజులు గడిచిన ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీని నెరవేర్చనందకు నీరసనగా ఈ దఫా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్టు లేఖలో తెలిపారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతి కార్యదర్శుల ద్వార పంపిణి చేయాలని ఎమ్మెల్యే వేముల కలెక్టర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# తిరుపతి వెళ్ళి వస్తుండగా..
# రైల్వే కోడూరు వద్ద రోడ్డు ప్రమాదం

- ఢీ కొన్న ప్రైవేటు బస్సు, కారు
- పటాన్ చెరుకు చెందిన దంపతులు మృతి

పటాన్ చెరు,విశాలభారతి



దైవ దర్శనానికి తిరుమలకు కుటుంబంతో కలిసి వెళ్ళి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో పటాన్ చెరు పట్టణానికి చెందిన దంపతులు మృతి చెందారు. కడప జిల్లా రైల్వే కోడూరు దగ్గర ఉదయం ట్రావెల్ బస్, కారు ఢీకొన్న ఘటనలో పటాన్ చెరుకు చెందిన దంపతులు అక్కడికక్కడే మరణించారు. స్థానిక సమాచారం ప్రకారం పటాన్ చెరు నియోజకవర్గ ఉత్తర భారతీయుల సంఘం అధ్యక్షుడు సందీప్ షా(39) తన భార్య అంజలి దేవీ(33) తో పాటు ముగ్గురు పిల్లలతో మూడు రోజుల కిందట దైవ దర్శనానికి తిరుమల బయలుదేరారు. ఆదివారం తిరుమల దర్శనం అనంతరం సోమవారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుగు ప్రయాణమయ్యారు. రేణిగుంటకడప జాతీయ రహదారిలో కుక్కల దొడ్డి వద్దకు రాగానే ప్రైవేట్ బస్, కారు ఢీకొనడంతో సందీప్ షా తో పాటు అతని భార్య అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృతుడి పెద్ద కూతురు తీవ్ర గాయాలతో తిరుపతిలో చికిత్స పొందుతోంది. మరో ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. సందీప్ షా దంపతుల మరణంతో పటాన్ చెరు పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి..

- షా మృతి వ్యక్తిగతంగా తీరని లోటు



- కుటుంబానికి అండగా ఉంటాం

పటాన్ చెరు పట్టణానికి చెందిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం నాయకుడు, జిఎంఆర్ యువసేన సభ్యుడు సందీప్ షా దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భార్య, పిల్లలతో కలిసి దేవాలయాలను సందర్శిస్తూ తిరుగు ప్రయాణంలో రైల్వే కోడూరు వద్ద జరిగిన ప్రమాదంలో సందీప్ షా అతని భార్య అంజలీదేవి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే.. తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిని సంఘటన స్థలానికి పంపించడం జరిగిందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తన కుటుంబంలో ఒక సభ్యుడిగా మెలుగుతూ.. అనునిత్యం ఉత్తర భారతీయుల సంక్షేమం కోసం తపనపడేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. షా మరణం వ్యక్తిగతంగా తనకు తీరని లోటని భావోద్వేగానికి గురయ్యారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తమ కుటుంబం అండగా నిలుస్తుందని తెలిపారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
21.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రెండు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం

విశాలభారతి, భీమదేవరపల్లి :
మిషన్ భగీరథ మహ్మదాపూర్ ప్రధాన పంపుహౌస్ సబ్‌స్టేషన్ కి విద్యుత్ సరఫరా అవుతున్న పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుటకు, మరమ్మతులు చేయుటకు విద్యుత్ శాఖ ఈ నెల 26, 27 వరకు మరమ్మత్తులు, పనుల కారణంగా భీమదేవరపల్లి మండలానికి రెండు రోజులు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల ప్రజలు సహకరించాలాని హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఈ నెల 22 బుధవారం, ఉ. 9 గం.లకు ముల్కనూర్ గ్రామ పంచాయితి కార్యాలయంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తాం

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- రూ.98లక్షల తో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు

శేరిలింగంపల్లి,విశాలభారతి:
శేరిలింగంపల్లినియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద పీట వేస్తామని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. సోమవారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ ల లో రూ. 98లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్స్, నిర్మాణ పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లవేళల ముందు ఉంటానని తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాదాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## శరవేగంగా తుర్కయంజాల్ అభివృద్ధి

- రూ.82కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, విశాలభారతి:
తుర్కయంజాల్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందని, ప్రజావసరాలకు అనుగుణంగా పనులు చేయిస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ పురపాలిక పరిధిలో రూ.82కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో అత్యంత వేగంగా తుర్కయంజాల్ జనాభా విస్తరిస్తోందని అన్నారు. దీనికి అనుగుణంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఇటీవల రూ.110కోట్లను ఇబ్రహీంపట్నం నియోజవకర్గానికి వచ్చాయని తెలిపారు. ఇందులో తుర్కయంజాల్‌కే అధిక నిధులు కేటాయించబోతున్నట్లు వెల్లడించారు. ప్రతి వార్డును అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్అండ్‌బీ నిధులతో అన్ని ప్రాంతాలకూ రోడ్లు వేయిస్తున్నామన్నారు. పురపాలిక పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చిల్డ్రన్స్ పార్కుల నిర్మాణం తదితర పనులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కాకుమాను సునీల్, నక్క శివలింగంగౌడ్, బొక్క రవీందర్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, మేతరి అనురాధ దర్శన్, కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, మాజీ ఎంపీపీ యాదిరెడ్డి, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, సామ భీంరెడ్డి, కొంతం వెంకట రెడ్డి (జానీ), డా.రాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మా రెడ్డి.

ఎల్బీనగర్ విశాలభారతి:
మన్సూరాబాద్ డివిజన్ లో ఉన్న ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఉదయ్ ఫౌండేషన్ వారు 500 లీటర్స్ సింటెక్స్ వాటర్ ట్యాంక్ మరియు క్యారం బోర్డ్,క్రికెట్ బ్యాట్ మరియు స్పోర్ట్స్ కి సంబంధించిన పరికరాలను ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మా రెడ్డిని ఆహ్వానించి పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉదయ్ కిరణ్ వెన్నల ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కొరకు ఆలోచించి ప్రభుత్వం చిన్న చూపుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాఠశాలలపై సొంత ఫౌండేషన్ల ద్వారా తమకు తోచినంత సహాయంతో విద్యార్థుల భవిష్యత్తు కొరకు విద్యలో మరియు స్పోర్ట్స్ లో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఒక అడుగు ముందుండాలని మంచి ఆలోచనలతో ముందుకు వచ్చిన ఉదయ్ ఫౌండేషన్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ముందున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ఎలాంటి అభివృద్ధి చేయకుండా యువతను మందు మత్తులో ఉండే విధంగా డ్రగ్స్ అలవాటు చేసి వైన్సేను బార్లను ప్రోత్సహించే విధంగానే ముందుకు కొనసాగింది కానీ కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా ఏమైనా మార్పులు చేస్తుందేమో అని అనుకుంటే ముందున్న ప్రభుత్వం కన్నా హీనంగా ఇంకా ముందుకు కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా రెడ్డి,ఉదయ్, కిరణ్ వెన్నెల,ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కిరణ్,శ్రీకాంత్,నరేందర్ మరయు బిజెపి నాయకులు శంకరయ్య,మునగాల హరీష్ రెడ్డి,నాంపల్లి రామేశ్వర్,యంజాల్ జగన్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను కాపాడండి

- అందేల శ్రీరాములు బినామీ సామంత రెడ్డి 4.20 ఎకరాల అసైన్డ్ భూమిని కబ్జా చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని ఆరోపణ
- తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్
- ప్రజావాణి లో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన ప్రవీణ్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:
మంచాల మండలంలోని ఆగపల్లిలో ఎస్ఆర్ గ్రూప్ అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గోడుకొండ్ల ప్రవీణ్ మట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 191 లో 2.22 గుంటల ప్రభుత్వ భూమి ,సర్వే నెంబర్ 187 లో 33.10 గుంటల భూముల్లో కొంత భాగం ఎస్సార్ గ్రూప్ వెంచర్ నిర్వాహకులు కబ్జా చేసి పార్కు కోసం కేటాయించారని గతంలోనే ఎన్నోసార్లు అధికారుల దృష్టికి,కలెక్టర్ దృష్టికి తెచ్చిన రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి ఇది ప్రభుత్వ భూమిగా వెంచర్ లో కొంత భాగం కబ్జా చేసినట్టు తేల్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూచిస్తూ రెవెన్యు అధికారులు హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారన్నారు. కాలక్రమేన వెంచర్ యజమానులు బోర్డుని తొలగించి రోడ్డు పనులను కొనసాగించారని అధికారుల సూచనలను బేఖాతారు చేసి ప్లాట్లు అమ్మడానికి వెంచర్ పనులు వేగవంతం చేస్తున్నారని దీంతో అధికారుల కనుసనల్లోనే ఈ నిర్వాకం జరుగుతోందని ఆరోపించారు. దీనికి ప్రధాన కారణం అందేల శ్రీరాములు బినామీ సామంత రెడ్డి 4.20 ఎకరాల అసైన్డ్ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని దీంతో అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తుందని 20 రోజుల్లో మళ్లీ సర్వే చేసి ప్రభుత్వ భూమి హద్దులు ఏర్పాటు చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్,కమిటీ సభ్యులు దూసరి లక్ష్మణ్ లు సోమవారం కలెక్టర్ కి ప్రజావాణి ద్వారా మరోసారి విజ్ఞప్తిగా వినతిపత్రం అందజేశారు.



## డిజిటల్ రంగంలో క్వాలిటీకి కేరాఫ్ గా "విశాలభారతి" పత్రిక

- 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన బీయన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:
క్వాలిటీకి కేరాఫ్ గా "విశాల భారతి" పత్రిక డిజిటల్ రంగంలో రాణిస్తుందని బీయన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సోమవారం విశాలభారతి పత్రిక 2025 సంవత్సరం క్యాలండర్ ను ఆ జర్నలిస్ట్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పత్రిక ఎన్నో ఆటుపోట్లను అధిగమిస్తూ పేద ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. అతి తక్కువ కాలంలోనే పత్రిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. అనతి కాలంలో విశాల భారతి పత్రిక అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని తెలిపారు. ఆదివారం రియల్ టాక్ పేరుతో ఒక పేజీని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కేటాయించడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కొంగళ్ళ జోగిరెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ గుండెమోని శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రంగనాథ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఆలయ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

తుర్కయంజాల్,విశాలభారతి
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులోని శ్రీ గోదారంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, తొలి దశలో రూ.30లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే రంగారెడ్డి హాజరయ్యారు. చైర్మన్‌గా నల్లబోలు అనిల్‌రెడ్డి, డైరెక్టర్లు సంరెడ్డి వెంకటరెడ్డి, మేకం ఎల్లయ్య, బాలగోని భూషణ్‌గౌడ్, డప్పు సుమలత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. తోచినంత ఆర్థికసాయం చేసి ఆలయ నిర్మాణానికి తోడ్పాటునందించాలన్నారు. విడతల వారీగా ఆలయానికి నిధులు కేటాయిస్తామన్నారు. త్వరలో గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగంగౌడ్, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ యాదిరెడ్డి, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, వద్దిగళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట, విశాల భారతి
డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీని జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పబ్బతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొచ్చర్ల వేణు, ఉపాధ్యక్షులుగా జి. వెంకటేశ్వర్లు, జే రమణ,జి. ఆనంద్ భాస్కర్ తో పాటు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య వ్యవహరించగా ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఎస్. భాస్కర్ ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం బలోపేతానికి మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువలు

- ప్రజావాణికి (87) ఫిర్యాదులు
- ఈ నెల 21 నుండి గ్రామ సభలు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ.నారాయణ రెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:
ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ సమీకృత జిల్లా కార్యాలయాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 87 ఫిర్యాదులు అందాయని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి నిర్వహించే గ్రామసభల గురించి మున్సిపాలిటీల వార్డుల్లో, గ్రామ పంచాయతీలలో ప్రజలకు తెలిసే విధంగా దండోరా వేయించాలని సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం, 21.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# నిరుపేదలకే సంక్షేమ పథకాలు ఇవ్వాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు పేరుమళ్ల సతీష్

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలో అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పేరుమళ్ల సతీష్ అన్నారు. పాలకీడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకి వినతి పత్రం ఇచ్చి అభ్యర్థించారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, ఎటువంటి రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా, పార్టీలకు అతితంగా ఎంపిక జరగాలి .

మొన్న విడుదల చేసిన కొత్త రేషన్ కార్డుల లిస్టులో భూస్వాముల పేర్లు, గవర్నమెంట్ ఎంప్లాయ్ ల పేర్లు ఉన్నాయి. అసలైన నిరుపేదలకు రేషన్ కార్డు లిస్టులో పేరు లేదు. కావున ఎంపీడీవో సమగ్ర విచారణ జరిపి ,అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూడాలి అని ఎంపీడీవోని కోరారు. కార్యక్రమంలో జాన్ రెడ్డి, మంద నాగయ్య, శ్రీను, హనుమంతు, వీరబాబు,అంజి,సిద్దు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

**వాజేడు, విశాలభారతి:** తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన చతిస్గడ్ తాళ్ల గూడెం గ్రామం నుండి ములుగు జిల్లా వాజేడు మండలం వైపు ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను వెంకటాపురం సిఐ బండార్ కుమార్ ఆదేశాల మేరకు వాజేడు ఎస్సై రాజకుమార్ గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద పట్టుకున్నారు అతని వద్ద ఉన్న 120 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని సారాను తరలిస్తున్న తాళ్ల గూడెం గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ పై కేసు నమోదు చేసినట్లు వాజేడు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు

**పాలకీడు, విశాలభారతి:** మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు అధికారులను కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వివిధ గ్రామ శాఖల నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇళ్లు ,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల అర్హుల ఎంపికపై



ఎంపీడీవో లక్ష్మితో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్పుడు ప్రచారం నమ్మవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలందరకి అందే విధంగా రాష్ట్ర భారీ నీటిపారుదల ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహాలు వద్దని ప్రస్తుతం జరుగుతున్న సర్వేతో పాటు, రేపు జరగబోయే గ్రామ సభల్లో అర్హులను కూడా గుర్తించి వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా భూమిలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12000 రూపాయలు అందించే విధంగా ఉపాధి హామీ, పని దినాల ఆధారంగా ఎంపిక చేస్తున్న ప్రక్రియను పూర్తిస్థాయిలో పరిశీలించి ఇంకా అర్హులైన పేదలందర్నీ గుర్తించే విధంగా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు మాజీ ఎంపిటీసీ మీసాల ఉపేందర్, నీమానాయక్,భూషిపల్లి వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,బాల్ రెడ్డి,శ్రీకాంత్,శేషు,సుబ్బు గౌడ్, నరసింహారావు,ముండ్ల నాగేష్,రమేష్,యాతం శ్రీను పాల్గొన్నారు.



# తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** తొర్రూరు మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రంలో ఆడిటోరియం నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ.5.25 కోట్లు మంజూరు కావడంతో సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి ఆడిటోరియం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.గత ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.ఆడిటోరియం నిర్మాణంతో పట్టణ రూపు రేఖలు మారనున్నాయని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్,మున్సిపాలిటీ ఏఈ రంజిత్,కౌన్సిలర్లు తూనం రోజా, కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మినీ బస్సు డిపోను ఏర్పాటు చేయాలి

- మంత్రి ఉత్తమ్ కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి

**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల కేంద్రంలో మినీ బస్సు డిపో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విజ్ఞప్తిచేశారు. సోమవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం దాటి పోయిందని, హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనూ, గడ్డిపల్లి ప్రాంతంలోనూ, ఇంకా అనేక చోట్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడాన్ని హర్షిస్తున్నామని, కానీ నేరేడుచర్లకు ప్రత్యేకంగా ఎలాంటి కొత్త అభివృద్ధికి శంకుస్థాపన చేయలేదని, కేవలం రోడ్ల వరకే పరిమితం అయ్యారని, ఇటీవల కాలంలో కొత్త బస్ స్టేషన్లు, బస్ డిపోలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారని అన్నారు. అందులో భాగంగా నేరేడుచర్లలో మినీ బస్సు డిపో ఏర్పాటు చేసి ఈ నియోజకవర్గంతో పాటు, సూర్యాపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తే ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యం అందరికీ అందుబాటులోకి వస్తుందని, ఉమ్మడి నేరేడుచర్ల మండలంలోని 90 శాతం గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, అలాంటప్పుడు ఉచిత బస్సు సౌకర్యం వల్ల మహిళలకు ఒరిగింది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లపూడి ఉపేందర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కిరణ్, సాయిబాబా పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం

**వాజేడు, విశాలభారతి:** జాతీయ రోడ్డు మహోత్సవాల సందర్భంగా వాజేడు ఎస్సై రాజకుమార్ వాజేడు మండల కేంద్రంలోని సంతపాకల సెంటర్లో అవగాహన సదస్సు నిర్వహించారు ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం అనే నినాదంతో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశంపై వాహనదారులకు రైతులకు యువతకు అవగాహన నిర్వహించారు ఎవరు కూడా మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనం నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని సూచించారు త్రిబుల్ రైడింగ్ ర్యాష్ డ్రైవింగ్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ జవాన్ లు పాల్గొన్నారు.



# అబాకస్ పోటీల్లో సిద్ధార్థ విద్యార్థిని ప్రతిభ

**తొర్రూరు, విశాలభారతి:** అబాకస్ పోటీల్లో పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో తాజాగా హనుమకొండలోని ఫాతిమా నగర్ లో బిషప్ బెరట్టా హైస్కూల్లో నిర్వహించిన అబాకస్ టాలెంట్ పోటీల్లో పాల్గొన్న సిద్ధార్థ హై స్కూల్ 4వ తరగతి విద్యార్థిని సుధగోని లాస్య ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. నిర్వాహకులు విద్యార్థినికి మెమెంటో సర్టిఫికెట్ అందజేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మూర్తినేని జయప్రకాష్ సత్కరించారు. స్టార్ జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించగా జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన లాస్యను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అభినందించారు. ఈ సందర్భంగా ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో గణితంపై బలమైన పునాది వేసేందుకు అబాకస్ దోహదపడుతుందని, దీని ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు.



# దళారులను నమ్మి మోసపోకండి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రాంత్

**వాజేడు, విశాలభారతి:** ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. సోమవారం వాజేడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని కొంతమంది పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకండి అన్నారు. గుడ్డిగా నమ్మి డబ్బులు ఎవరికి ఇవ్వొద్దని అర్హులైన ప్రతి పేదవారిని అధికారులే గుర్తించి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, ఎస్కే కాజావలి, మల్లెల దుర్గారావు చెన్నం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, విశాలభారతి:** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము. అంటూ 21 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకేచోట కలుసుకున్నారు. మధురస్మృతులను నెమరేసుకున్నారు.చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తారతమ్యాలు లేని లేత వయసులో చదువుతూ స్నేహితులైన వారంతా తంగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తికాగానే ఎటు వారు అటు విడిపోయారు. 21ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకునే సరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇదాంత తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం చోటుచేసుకుంది. ఇదే పాఠశాలలో 2003 2004 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. వారంతా ఒకే చోట కలుసుకుని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.

# హరీష్ రావును కలిసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును సోమవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని అన్ని విధాలుగా పటిష్టపరిచేలా కృషి చేయాలని హరీష్ రావు చెప్పినట్టు వారు తెలిపారు.

# ఎల్ఓసి అందజేత



**బాల్కొండ, విశాల భారతి:** ఏర్గట్ల మండలం తడపాకల్ గ్రామానికి చెందిన బాధితుడు మహమ్మద్ షరీఫ్ గత కొంత కాలంగా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వైద్య పరీక్షల అనంతరం షరీఫ్ కు ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించారు. ఆపరేషన్ కొరకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుండడంతో బాధితుడు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. వెంటనే ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2 లక్షల 50వేల ఎల్ఓసిని మంజూరు చేయించి అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి బాధితుడి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక




# అఖిల్-జైనాబ్ పెళ్లి డేట్ ఫిక్స్..!



టాలీవుడ్ మన్మధుడు నాగార్జున ఇంట మరోసారి పెళ్లిభాజాలు మోగనున్నాయి. హీరో అక్కినేని అఖిల్ పెళ్లి త్వరలోనే జరుగనున్నది. జైనాబ్ రవద్జీతో అఖిల్ ఎంగేజ్‌మెంట్ గతేడాది నవంబర్ 26న జరిగిన విషయం తెలిసిందే. వీరిద్దరి నిశ్చితార్థానికి సంబంధించిన ఫొటోలను నాగార్జున సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ ఎంగేజ్‌మెంట్ జరిగిన విషయాన్ని ప్రకటించారు. తాజాగా వీరిద్దరి పెళ్లికి డేట్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. మార్చి 24న వీరిద్దరి పెళ్లి జరుగుందని తెలుస్తున్నది. అయితే, అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అఖిల్ పెళ్లిని గ్రాండ్‌గా నిర్వహించేందుకు నాగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వివాహానికి సినీ, రాజకీయ ప్రముఖులను ఆహ్వానించనున్నారు.అఖిల్, జైనాబ్ పెళ్లి సైతం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలోనే జరుగనున్నట్లు సమాచారం. లేదంటే డెస్టినేషన్ వెడ్డింగ్‌కి వెళ్లే ఛాన్స్ ఉందని.. ఆ తర్వాత హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. అఖిల్ సోదరుడు నాగచైతన్య ఇటీవల పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రముఖ నటి శోభితా ధూళిపాళను అన్నపూర్ణ స్టూడియోలో ఏర్పాటు చేసిన వేదికపై సంప్రదాయబద్ధంగా పెళ్లి జరిగింది. ఈ వివాహానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

# రెడ్ కాటన్ చీరలో దివి



ఇటీవల సంక్రాంతి కానుకగా వచ్చిన డాకు మహారాజ్ సినిమాలోనూ ఈ అమ్మడు కనిపించిన విషయం తెల్సిందే. అయితే అందంకు తగ్గట్టుగా మంచి ఆఫర్లు రావడం లేదు అనేది కొందరి అభిప్రాయం. ఈమె అందం సోషల్ మీడియాకే పరిమితం అవుతోంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసే ముద్దుగుమ్మ దివి మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి రెడ్ కాటన్ చీరలో దివి కనిపించింది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే నడుము మడతలను చూపిస్తూ దివి కవ్విస్తోంది. టాలీవుడ్‌లో ఉన్న ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే దివి అందం విషయంలో చాలా ముందు ఉంటుంది. అంతే కాకుండా నటనలోనూ ఇప్పటికే చాలా సార్లు నిరూపించుకుంది. అయినా ముద్దుగుమ్మకు టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు.ఇలాంటి చీర కట్టు ఫోటోల్లో, మోడ్రన్ డ్రెస్‌ల్లో, స్కిన్ షో చేసే ఫోటోల్లో ఈ అమ్మడు అలరిస్తూ వచ్చింది. ఎన్నో సార్లు ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అయ్యాయి. మరోసారి ఈమె అందమైన ఫోటోలను సోషల్ మీడియాలో నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. సాధారణంగానే చీర కట్టులో దివి చాలా అందంగా ఉంటుంది. ఈసారి అంతకు మించి అందంగా ఉంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ కాటన్ చీరలోనూ ఇంత అందంగా కనిపించవచ్చు అని దివి నిరూపించింది అంటూ నెటిజన్స్ కొందరు ఈమె ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ తెగ లైక్ చేస్తున్నారు.



# మృణాల్ కి లక్కీ ఛాన్సే..

సీతారామం తో సూపర్ హిట్ అందుకున్న మృణాల్ ఠాకూర్ తెలుగులో ఊహించని క్రేజ్ సొంతం చేసుకుంది. సీతారామం తర్వాత వెంటనే హాయ్ నాన్న పడటం అది కూడా హిట్ అవ్వడంతో అమ్మడికి తిరుగు లేదని అనుకున్నారు. ఐతే థర్డ్ సినిమాగా చేసిన ఫ్యామిలీ స్టార్ షాక్ ఇవ్వడంతో కాస్త డల్ అయ్యింది. ఐతే మృణాల్ ఇటు టాలీవుడ్ లోనే కాదు బాలీవుడ్ లో కూడా దూసుకెళ్తుంది. అక్కడ కూడా వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది.మృణాల్ ఠాకూర్ సౌత్ క్రేజ్ ని బాలీవుడ్ మేకర్స్ కూడా వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆమెకు వెరైటీ పాత్రలు ఇస్తున్నారు. బాలీవుడ్ లో తనకు సరైన పాత్రలు రావట్లేదని ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఇప్పుడు అక్కడ కూడా తనని గుర్తిస్తున్నందుకు సంతోషిస్తుంది. ఐతే లేటెస్ట్ ఆ అమ్మడి ఖాతాలో ఒక క్రేజీ సినిమా వచ్చి చేరింది. 2013 లో రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన మర్యాద రామన్న రీమేక్ గా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ సినిమా వచ్చింది. ఆ సినిమాకు సీక్వెల్ గా పార్ట్ 2 చేస్తున్నారు.సన్ ఆఫ్ సర్దార్ 2లో మృణాల్ ఠాకూర్ కి ఛాన్స్ వచ్చింది. అజయ్ దేవగన్ నటిస్తున్న ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల అమ్మడు సంతోషపడుతుంది. రాజమౌళికి ఈ సన్ ఆఫ్ సర్దార్ 2 కి ఏమాత్రం సంబంధం లేదు. ఐతే ఈ సీక్వెల్ మాత్రం ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు మేకర్స్. ముఖ్యంగా మృణాల్ కి ఇదొక మంచి అవకాశమని అంటున్నారు. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో తన అభినయంతో మెప్పించిన మృణాల్ కి బాలీవుడ్ లో కూడా అలాంటి ఛాన్స్ వచ్చిందని అంటున్నారు.సన్ ఆఫ్ సర్దార్ 2 లో ఆమెది కూడా మంచి పాత్ర అని.. సినిమాలో ఆమె సీన్స్ కూడా హైలెట్ గా నిలుస్తాయని అంటున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2 తర్వాత మృణాల్ ఠాకూర్ కెరీర్ మళ్లీ జోష్ అందుకుంటుందని చెబుతున్నారు. మృణాల్ కూడా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా తన దాకా వచ్చిన ప్రతి సినిమా చేస్తూ అలరిస్తుంది. మరి సన్ ఆఫ్ సర్దార్ 2 మృణాల్ కి ఎలాంటి క్రేజ్ తెచ్చి పెడుతుందో చూడాలి. రాజమౌళి రిఫరెన్స్ ఉన్న సినిమా సీక్వెల్ అనేయగానే మృణాల్ మరో ఆలోచన లేకుండా ఈ సినిమా చేసేందుకు ఓకే చెప్పిందని టాక్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.